548) నారాయణి

ప॥ ఎరవుల వారెవ్వరు యిందులో నీకు। విరివి కాడవు నీవు విచ్చేయవయ్య ॥

చ॥ తగవెల్ల నీయందె తగిలించినదిగాన। మగువలతో జెలి మాటాడదు।
వగయెఱగ కిందాకా బడుండితిమి। అగడు నీవల్లదీరు నాడకు రావయ్యా ॥

చ॥ పాయమెల్లా నీకే పాలుపెట్టినదిగాన। వేయైన తన గుట్టు వెళ్ళవేయదు।
చాయ దెలియ కిందాకా సరితలు చూచితిమి। నీ యందే చిక్కులు వాసి నిక్కిచూడవయ్యా ॥

చ॥ వొరసి కౌగిలినీకే వొప్పగించినదిగాన। సొరిది నెవ్వరి బుద్ధి చొరనియ్యదు।
యిరవై శ్రీవేంకటేశ యీపెనిట్టె కూడితివి। వెరవు నీ వల్ల నుంది విడె మియ్యవయ్యా ॥